భారత లక్ష్మి బ్రిటన్ వచ్చిక భూమిమీద పాదం మోపి రమారమి రెండున్నర సంవత్సరాల యింది. పరదేశంలో పరాయి దేశస్థులు ఎదుర్కొనే సమస్యలన్నింటినీ యిట్టే పరిష్కరించుకుని సుస్థిర నివాసం ఏర్పరచుకుంది ఓ మంచి వైద్యురాలుగా.

భారతికి వైద్య విజ్ఞానంతో పాటు. వివేకం లోకజ్ఞానం బహు పాళ్ళల్లో వున్నాయని చెప్పొచ్చు. కాని కాస్త మాట పట్టింపుతనం, మోమాటం లేకపోవడం అన్నవి ఓ పాలు ఎక్కువలో ఉండడం వలన చాలా మందికి చాలాసార్లు ఓ చిన్న తరహా చీలి ఋచ్చొ ఈవిడ అన్నట్లు కనిపిస్తుంటుంది పాపం.


నిజానికి భారత లక్ష్మి మాత్రం సద్గుణ సంపన్నురాలు. వినయ విధేయతలు సగటు పాళ్ళల్లో వున్న అసలైన సిసలైన తెలుగు వారి ఆడపడుచే?

తను సకుటుంబ సమేతంగా తరలి రాక పోయినా యింగ్లాండు వచ్చిన అయిదారు మాసాలకే భర్త భార్గవరావునీ, బంగారు బొమ్మల్లాంటి కన్నబిడ్డలీని కొని తెచ్చుకుంది రానూపోనూ ఖర్చులు తనే భరించి.

బ్రిటన్ రాకపూర్వం భార్గవరావు కూడా భారతిలా ఓ తెలుగు నిరుద్యోగే. పైగా అతి నెమ్మదస్థుడు. అతి మొహమాటస్థుడు కూడాను. నిజానికి భార్గవ ఏ సాధు సంతతికో చెందినవాడు అని చెప్పొచ్చు. ఈగ కుట్టినా, గోవు కరిచినా కోపగించుకోడు. ఎదుటివాడు తెలిసివుండి తనని తన్నినా పాపం ఆ వెధవకాలికి ఎక్కడ దెబ్బ తగిలిందో అని సారీ చెప్పుకునే రకం అతడి తత్వం. అలా అని భార్గవరావు చచ్చువాడు, అసలు చేవే లేనివాడు అని చెవులు కొరుక్కోవడం చాలా తెలివితక్కువతనం. అతనిలోనూ విప్లవాత్మకమైన వూహలు కొన్ని వున్నాయి. ఆ వూహల్ని వూసుల్లో పెట్టగల తేలివీ తెగింపూ కూడా ఎక్కడో గుండెల్లో మారుమూల గూడు కట్టుకుని నిక్షేపంగానే వున్నాయి. మరి దేనికైనా సమయం రావాలిగా అని సమర్థించుకోటం ఒక్కటే అతగాడి ఆవేశాల్ని ఆశల్ని ఎప్పటికప్పుడు అణగద్రొక్కిపారేస్తోంది. అతడ్ని అన్ని విధాలా అసమర్థుడిని చేసి

ఎంతైనా పలకమారకుండా కాయి పండవుతుందా? వక్వానికి రాకుండా అగ్ని గోళం అగ్గి క్రక్కుతుందా?

భార్గవలాంటి సుతిమెత్తని మనిషి మొండి రోగాలు కుదిర్చే వైద్య విద్య ఎలా చేపట్టాడో ఆ పరబ్రహ్మకే తెలియాలి. అందుకేనేమో వైద్య విద్య అంతగా వంటబట్టలేదు అతగాడికి. తాడేపల్లిగూడెం దగ్గరలో తాడివల్లి అనే గ్రామంలో తాతగారు గడించిన పొలంలో దుక్కి దున్నడం యిష్టంలేక తన వాటా పొలం అమ్మించి, ఆ డబ్బుతో డొనేషన్ కట్టి మెడికల్ కాలేజీలో సీటు కొనుక్కున్నాడు. కొత్తగా రిలీజ్ అయిన సినిమాకి బ్లాక్‌లో టిక్కెట్టుకొన్నట్లు! కాని ఎనాటమీ హాలులో అడుగుపెట్టాక తెలిసింది పాపం, చచ్చిన శవాన్ని కోసి ఖైమా చేసి మానవుడి అంతరంగాల్ని చదివి తెలుసుకోవటంకంటే బీడువారిన తాతగారి పొలాన్ని సాగుచేయడమే తేలికని. ఏనీ వే యిట్ ఈజ్ టూ లేట్ అని సర్దిపుచ్చుకుని కాకినాడలో వైద్య విద్య నిదానమే ప్రధానం అన్నట్లు నెమ్మదిగా ఓ పదేళ్ళకి పూర్తిచేసి పట్టా చేపట్టాననిపించాడు భార్గవరావు. మరో పన్నెండు మాసాలు సొంత వూరులో ప్రయిమరీ హెల్తుసెంటరు ప్రక్కన ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టి బాగా దెబ్బతిన్నాడు. భార్య పుణ్యమా అని



బ్రిటన్ రావటానికి వీసా అయితే సంపాదించుకోగలిగాడుకాని తెల్లవాళ్ళు పెట్టే వైద్య పరీక్షలు మాత్రం అంత తెలివిగా. తేలికగా నెగ్గుకురాలేకపోయాడు. ఇంగ్లండులో వైద్యుడిగా ప్రాక్టీస్ చేయటానికి లైసెన్సు బిళ్ళలు యిచ్చే జి.ఎమ్.సి అనే ఓ సంస్థ విదేశీయ వైద్యులకి. ముఖ్యంగా భారతదేశం నుంచి వలస వచ్చిన వైద్యులకి పెట్టే ప్లాబ్ అనే ఓ విషమ పరీక్ష అప్పటికే అయిదుసార్లు తప్పి చాలా చిన్నబుచ్చుకున్నాడు భార్గవరావు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా మెడికల్ పుస్తకాలు ఆకలి వేసినప్పుడల్లా నెమరువేస్తూ గజనీ. ఘోరీల్లా. ఆ ప్లాబ్ అనబడే పరీక్షమీదకి దండయాత్రలు సాగిస్తూనే వున్నాడు ఎంతో సహనంతో.

అలాంటి రోజుల్లో భార్గవరావుకి ఆత్మబంధువై వెలిశాడు మరో పదహారణాల ఆంధ్రుడు. పేరు రాజారావు. వూరు రాజవోలు. దరిదాపుల్లో వున్న ఓ పిచ్చాసుపత్రిలో మంచి వుద్యోగమే వెలగబెడ్తున్నాడు. డాక్టరు రాజారావు సైకియాట్రీ రిజిస్ట్రారుగా విసిగి వేసారిపోయిన ప్రాణానికి వూరట ఎలా కలిగించాలో బాగా తెలిసిన మనిషి రాజారావు. పెద్ద అందగాడు కాకపోయినా ఓ దారి తప్పిన దొరసాని నర్సు అతడ్ని వరించి వుంచుకుంది. యింట్లో యిల్లాలిలా అతగాడికి హాస్పిటల్ వాళ్ళు యిచ్చిన ఫ్లాట్‌లో యించక్కా యిమిడిపోతూ.

భార్గవరావుకి బరువెక్కిన అతడి మనసుకి కావలసినంత వుపశమనం కలిగింది.

ఆ కొత్త పరిచయంతో రాజారావు చూపించే ఆదరణ ఆత్మీయతకంటే అతగాడు అందించే ఔషధాలే భార్గవరావుకి బాగా ఆకట్టుకున్నాయి.

విస్కీ తాగితే విసుగుదల తగ్గుతుందనీ బ్రాందీ పుచ్చుకుంటే బరువు బాధ్యతలు మర్చిపోవచ్చనీ అతడికి ధైర్యంచెప్పి రకరకాల మత్తుపానీయాలు దండిగా పట్టించడం ప్రారంభించాడు రాజారావు. మొదట్లో సర్దాఅలా మూడు మాసాలు తిరగకుండానే

# పిట్టపోరు

సాయిరమేష్ (రాధ)



## విజ్ఞప్తి

క్రిస్టమస్. నూతన సంవత్సర అభినందనలు పంపేవారు సరైన సమయంలో అవి బట్వాడా కావాలంటే వీలైనంత ముందుగా వాటిని పోస్టు చెయ్యవలసిందని. 250 లేదా అంతకన్నా ఎక్కువ గ్రీటింగులు పంపేవారు స్టాంపులుకొని అతికించే శ్రమలేకుండా. ఆ స్టాంపుల తాలూకు డబ్బును పోస్టు ఆఫీసులో చెల్లించినట్లయితే ఆ గ్రీటింగ్స్ పంపే ఏర్పాట్లు చేసినట్లుగా విజయవాడ డివిజన్ సీనియర్ పోస్టల్ సూపరింటెండెంట్ తెలియజేశారు.

★★★ ★★★

భిలాయ్ (మధ్యప్రదేశ్) సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో ఇటీవల వెలువడిన 'కేక' మాసపత్రికను శ్రీ వరవరరావు ఆవిష్కరించారు. శ్రీ ఎ. సాంబశివరావు. శ్రీ ఓరుగంటి నరసింహారావు. శ్రీ గూడ శ్రీరాములు ప్రసంగించారు. అనంతరం శ్రీ పి.యస్. శర్మ దర్శకత్వంలో 'గరీబీ హటావో' నాటికను ప్రదర్శించారు.

# సమాచారమ్

## రచనలకు ఆహ్వానం

విస్ఫోటం సాహితీ సాంస్కృతిక సమాఖ్య ప్రచురిస్తున్న సాహితీ బులెటెన్ కోసం మినీ కథలు. మినీ కవితలు వ్యాసాలను ఆహ్వానిస్తున్నారు. రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా:

ఎడిటర్.
విస్ఫోటం
బ్లాక్ 4L/14 B1. యూనిట్-16.
వింపురా. ఖరగ్‌పూర్-721 304

## వెంకట్ అవార్డు కార్టూన్ల పోటీ

హైదరాబాద్‌లోని సాధన సమితి. యువ వ్యంగ్య చిత్రకారుడు 'వెంకట్' పేరిట కార్టూనుల పోటీ నిర్వహిస్తున్నది. ఈ పోటీలో పాల్గొన దలచినవారు రెండు కార్టూన్లు పంపవచ్చు. ఇవి 8×12 అంగుళాల సైజులో ఉండాలి. ఎంట్రీలతో పాటు హామీ పత్రం జతపరచాలి. ప్రవేశ రుసుం లేదు.

పాల్గొనదలచినవారు తమ కార్టూన్లను 1985 జనవరి నెలాఖరులోగా కార్యదర్శి. సాధన సమితి. వివేక్ నగర్. చిక్కడపల్లి హైదరాబాదు-500 020 చిరునామాకు

మామూలు అలవాటు అయిపోయింది భార్గవకి అదంతా.

దానితో భార్గవకీ. భారతికీ మధ్య మరో భారత సంగ్రామం తల ఎత్తే సమయం ఆసన్నమయింది. కాస్త లోటుపాట్లు పొడ చూపిన కుటుంబంలో అపార్థాలు. ఆరోపణలు తోణికిసలాడాలే కాని కలతలు కార్చిచ్చై ముచ్చటైన సంసారాన్ని రోస్ట్ చేసి మూడు ముక్కలు చేయటానికి ఎంతోసేపు పట్టదు.

గంట గంటకీ ఎంగిలి వేళ్ళతో తడుపుకుంటూ. రాత్రంతా పుస్తకాలతో జాగారం చేసే భార్గవరావు రాత్రి పది దాటకుండానే టి.వి. ముందు చతికిలబడి కునికిపాట్లు పడ్తుంటే భారతికి వళ్ళు మండిపోయేది. అయినా శాంతం వహిస్తూ వచ్చింది చాన్నాళ్ళు.

"మీ పద్ధతేమీ నాకు నచ్చలేదు సుమా" ఆఖరికి నిలదీసి అడిగింది భారతి ఓ శనివారం సాయంత్రం చపాతీలు తిరగవేస్తూ.

క్రిందటి రాత్రి రాజారావు యిచ్చిన విందులో బకార్డీ బాగా త్రాగి. అణుడుగు పెట్టలా సోఫాలో పడుకుని అవస్థ పడుతున్నాడు భార్గవ. బుర్రలో ఎవరో రోకటి పోటుతో పిండిదంచుతున్నట్లుంది. అతగాడికి మత్తు వదిలిపోయిన తిమ్మిరతో (హేంగు ఓవరుతో.)

అర్ధాంగి అదమాయింపుకి వులిక్కిపడి "ఆ.... ఏమన్నావో.... అరె.... అప్పుడే చివ్ప్రారంభమయిందా.... మై గుడ్‌నెస్ ఈ పాడు నిద్ర నన్ను పట్టుకుని పీడించేస్తుందనుకో...." అన్నాడు భార్గవ కంగారు కప్పిపుచ్చుకోవటానికి టి.వి.లో వస్తున్న అమెరికన్ ఎడ్వంచర్ సీరీస్‌వైపు ప్రసక్తి మళ్ళించే వ్యర్థ ప్రయత్నం చేస్తూ.

"అదే ఆ మాయ మాటలు- ఆ మతిమరుపుతనమే ఎందుకని అడుగుతున్నాను పరీక్షలు పాసవడం చేతకాక వాడితో వీడితో కలసి పోకిరి వేషాలు వేస్తారా.... మీకు అసలు సెన్స్ ఆఫ్ రెస్పాన్స్‌బిలిటీ ఏమైనా వుందా. అవ్వ ఎవరైనా చూస్తే నవ్విపోతారు. యిద్దరు పిల్లల్ని యింట్లో పెట్టుకుని మీకు యిదేం పాడుబుద్ధండీ...."


నివ్వెరపోయాడు భార్గవరావు. "ఏమిటి భారతీ ఏమిటా వాగుడు నీకేమైనా మతిపోయిందా" అన్నాడు తడబాటు కప్పిపుచ్చుకోలేక తబ్బిబ్బవుతూ

"పిచ్చెక్కింది నాకాదు మీకు. పాడు అలవాట్లన్నీ మరిగి వెనకా ముందూ తెలీకుండా పోతోంది మీకు. నాకు తెలీదనుకోకండి. మీ తప్పుడు పనులన్నీ ఎప్పుడో పసికట్టాను. మాయ మాటలుచెప్పి మీరేమీ నన్ను మోసపుచ్చక్కర్లేదు ఏదో తెలుగువాడుకదా తోటి డాక్టరుకదా అని పరిచయం చేస్తే యిద్దరూ కలిసి త్రాగుబోతుల్లా తప్పతాగితందనాలు త్రొక్కుతారా ఛీఛీ" చీదరించుకుంది భారతి చెప్పలేని వుద్రేకంతో.

"భలేదానివే.... త్రాగుటమా పాడా.... ఏదో సర్దాకి బయట బాగా చలిగా వుందని కాస్తమందులా చిన్న షెర్రీ పుచ్చుకున్నానంతే. మోతాదు మించలేదు సుమా.... ఐయ్ ... ప్రామిస్...."

సముర్ధించి చెప్పుకున్నాడు భార్గవ చిరుమందహాసంతో సహధర్మచారిణిని శాంతింపచేయటానికి ప్రయత్నిస్తూ.

"అలాగా అంత చలిగా వుంటే ఓ రెండు స్వెట్టర్‌లు వేసుకుని ముసుగుతన్ని పడుకోపోయూరా సిగ్గులేదూ తేరగా వచ్చింది కదా అని తాగటానికి ...... ఎవరో పారబోసిన మోచేతి నీళ్ళకి అరచేయిపట్టే మీలాంటి మగవాళ్ళని ...అసలు ఏమంటారో తెలుసా




మీకు ..." వుగ్రరూపం దాల్చింది భారతలక్ష్మి

"ఏమిటా నీలాపనిందలు భారతీ.... నీకేమైనా నిజంగా వెర్రి పట్టిందా .. డోంట్ బి ఎ స్టుపిడ్" అన్నాడు భార్గవ. భార్యామణి చెప్పాచెయ్యకుండా అంత పెద్ద ఎత్తున దండయాత్ర సాగించడంతో బిక్కచచ్చిపోతూ. తను మగాడినన్న సంగతి యింకా చూచాయిగా గుర్తుంచుకుంటూ "అవును నేనొక స్టుపిడ్‌నీ ... మీరొక ఆదర్శపురుషులూను.... ఛీ ఛీ. మనిషై పుట్టాక కాస్త సిగ్గు లజ్జ వుండాలండీ. కట్టుకున్న యిల్లాలు గడించి పెడ్తుంటే. కాలుమీద కాలేసుకుని కూర్చుని తినటం మగతనం అనిపించుకోదు...."

భారతి నోరు జారింది. భార్గవ చేయి జారాడు

పూలబాటలో సాగిపోతోంది అనుకున్న సంసారయాత్రకి నడిదారిలో ముళ్ళ

దొంకలూ అనుకోని ఆటంకం ఒకటి అడ్డు పడటంతో. హఠాత్తుగా హాల్టుపడటం. దెబ్బతిన్న ప్రయాణీకులిద్దరూ పొరపాటున ప్రక్కనున్న ముళ్ళపొన్ను చేరటం అంతా ఏదో సినిమాలో ఎడబాటు సీన్‌లా జరిగి పోయింది. ఫలితంగా వాళ్ళిరువురి మధ్యా అప్పటినుంచీ ఎనలేని కలతలు చెలరేగాయి.

అలకలు. ఆందోళనలు - అనుమానాలు ఆరోపణలు యిదీ వాళ్ళ దైనందిన జీవితం. వరుసగా మరో ఆరు మాసాలు.

భారతి బెంగపడింది. ఏ కంటికంటి కింట కన్నీరు వలకదు చల్లని కుటుంబంలో కల్లోలం ఏర్పడినప్పుడు?

భార్గవరావులో కూడా చెప్పలేనంత మార్పు వచ్చింది. వైద్య వృత్తి మీదే ఓరకమైన వైరాగ్యం ఏర్పడింది అతనికి. అసలు పుస్తకం ముట్టటంలేదు సరికదా. పరీక్ష పాసై వైద్య వృత్తి చేయటానికి లైసెన్సు సంపాదించుకోవాలన్న ధ్యాసే లేదు యిప్పుడు అతనిలో?

బాగా ఆలోచించి భారతలక్ష్మి ఓ పెద్ద నిర్ణయానికి వచ్చింది ఆఖరికి ఇంటి లోటు పాట్లు వాకిట్లో పెట్టుకుని నలుగురిలో నవ్వులపాలవటం కంటే నేర్పుగా యిల్లు చక్కదిద్దుకోటం మంచిదనిపించింది ఆ మహా యిల్లాలికి.

తన సంసార సమస్యని పరిష్కరించు కోటంలో తనకి కాస్త చేదోడు వాదోడుగా ఎవరైనా వుంటారనుకుంటే వారు క్రిష్ణ మూర్తి దంపతులేనని ఆమెకు గాఢనమ్మకం.

అందుకే ఆ ఆత్మీయుల్ని వెంటనే ఆశ్రయించింది భారతి. పాంచాలి వేణు గోపాలుడ్ని శరణు వేడినట్లు!

* * *

క్రిష్ణమూర్తి మాటకారి. పూసుపోక వేణుగోపాలుడు పిల్లనగ్రోవి వూదేసినట్లు ఎదుటివాళ్ళ బుర్రలు పగిలేలా సొల్లుకబుర్లు చెప్పటంలో ఆయనకి ఆయనే సాటి. బర్మింగుహామ్ అనే ఓ పెద్ద నగరంలో ప్రయివేట్ ప్రాక్టీసు చేస్తూ ఓ పదిహేనే ళ్ళుగా యింగ్లండ్ గడ్డమీద సుస్థిరనివాసం ఏర్పరచుకుని. తెలుగు వాళ్ళందరికీ తల మానికంగా తన పేరు సార్థకం చేసుకున్నాడా పెద్దమనిషి. సంసారచింతలు చక్కదిద్దటం దగ్గరనుంచి. జాతిమత విచక్షణవుండకూడ దని వక్కాణిస్తూ తెల్లవాళ్ళతో శాంతి సమరం సాగించడంవరకూ అన్నిటిలో ఆయనదే పైచేయి.

అలాంటి క్రిష్ణమూర్తిగారింటికి ఓరోజు డిన్నరు పార్టీకి వెళ్ళాల్సి వచ్చింది భార్గవ రావుభారతలక్ష్మి బలవంతం మీద. అప్పటికే భారతి పెట్టుకున్న మొర విని కృష్ణమూర్తి గారి మనసు మండుటెండలో మంచు ముక్కలా కరిగిపోయింది. అందుకే ఆ భార్గవ భారతి యుద్ధంలో వుచితంగా రధ సారథ్యం వహించటానికి వప్పుకున్నాడా యన ఆ తెలుగు ఆడపడుచు తల నిమిరి.

ఆ రోజు పార్టీకి అసలు కారణం క్రిష్ణ మూర్తిగారి గారాల కూతురి పుట్టినరోజు పండగవ్వడం ఎందరో పేరున్న వైద్యులు. మరెందరో మహానుభావులు సకుటుంబ సమేతంగా వేంచేశారు క్రిష్ణమూర్తిగారి ఆతిధ్యం స్వీకరించటానికి.

అందరి మధ్య. ఓపల్చటి గాజు గిన్నెలో అలుక్కుపోయిన ఐస్‌క్రీమ్‌లా ఆనీజీ గా ఫీలవుతున్నాడు భార్గవరావు. ఓ మూల వంటరిగా కూర్చుని ఎలక్ట్రిక్ హీటరు దగ్గర చలికాగుతూ. అందరి బాతాఖానీ అన్య మనస్కంగా ఆలకిస్తూ.

అందరికీ వుద్యోగాలున్నాయి. దర్జాగా తిరగటానికి కార్లున్నాయి. ఖరీదైన సూటు లున్నాయి. వంటికి పూసుకోటానికి రక రకాల సెంటులున్నాయి. మరి తనకో? తనకి ఏదీ లేదే? అసూయతో కాదు. ఏమీ చేయలేని చేతకానివాడినైపోయానే అన్న

## కళావాహిని

ఆంధ్ర విశ్వకళాపరిషత్, వాల్తేరు థియేటర్ ఆర్ట్స్ ఆచార్యులు శ్రీ అత్తిలి కృష్ణారావు 'జీవితమే నాటకం. నాటకమే జీవితం' అనే శీర్షికలో వారం విడిచి వారం నాటకరంగ అంతరంగం గురించి టుమ్రీలు వ్రాస్తారని తెలియపరచడానికి ఆనందిస్తున్నాము.

—ఎడిటర్

## గాధావళి

## కథం కాశినాథః?

తిరువతి వేంకట కవులు వెనకటికి ఒక అవధాన సభలో. వ్యాకరణంలో మేము మొనగాళ్ళము అన్నారుట.

హాత్తెరి! ఇంత పొగరా మీకు. శాస్త్రసభ పెట్టిస్తాం రండి అయితేను-అని శ్రోతల్లో కొందరు సవాలు విసిరారుట.

ఓ అల్లాగే! తప్పకుండా పెట్టించండి. నిక్షేపంగా వస్తాం. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం ఎవరిని ఢీకోమంటే వారిని ఢీకొంటాం-అని తిరుపతి కవులు మాంచి ధీమాగా ఒప్పుకున్నారుట.

కాశినాథశాస్త్రిగారని అప్పట్లో సంస్కృత వ్యాకరణానికి నిధి. ఉద్దండపిండం. వారితో వీరికి శాస్త్రార్థం ఏర్పాటయింది.

ఏం మహా విషయాలు చర్చకు వస్తాయో ఎవరు గెలుస్తారో ఎలా గెలుస్తారో చూద్దా మని ఎక్కడెక్కడి నుంచో కవులూ. పండితులూ తరలివచ్చారుట. సభ ప్రారంభం అయ్యింది. అంతా ఊపిరి బిగ బట్టుకుని చూస్తున్నారు.

చెళ్ళపిళ్ళవారు ఓం ప్రథమంగా చర్చను ప్రారంభిస్తూ ఠీవిగా "కింత్వన్నామః" అని పేరు అడిగారుట.

కాశినాథశాస్త్రి అని అంతకన్నా దర్పంగా అవతలివారు సమాధానం చెప్పా రుట.

వెంటనే చెళ్ళపిళ్ళవారు "కథం కాశి నాథః" అంటూ గొంతు పట్టుకున్నారుట.

కాశినాధుడు అని దీర్ఘంతో ఉండాలి గదా కాశినాధుడు అని హ్రస్వంతో ఎలా కుదురుతుంది అని చెళ్ళపిళ్ళవారి ఆశంక.

అంతే అక్కడితో అయిపోయింది. అంతటి మహా పండితుడూ సమాధానం తోచక గుటకలు మింగుతూ మీనమేషాలు లెక్కపెట్టడం మొదలుపెట్టాడు. వైయాకరణ ఖసూచి అయిపోయాడు.

ఇంకేముంది తిరుపతి కవులు గెలిచినట్లు ప్రకటించేశారు.

అనక చెళ్ళపిళ్ళవారే ఆ సంగతి కిటుకు చెప్పేశారుట. వ్యాకరణంలో వారిని మేము జయించటం కలలోని మాట. అయితే మా అదృష్టవశాత్తు శాస్త్రిగారికి శాస్త్రం తెలు సునే తప్ప లౌక్యం అసలు తెలీదు. అంచేత బతికిపోయాం.

నా ప్రశ్నకి వారు అంతగా తలకిందులు అయిపోయే పనిలేదు. "యథా కాళిదాసః" "తథా కాశి నాథః" అంటే సరిపోతుంది. కాళిదాసు ఎలాగో కాశినాధుడు అలాగే. దీనికి శాస్త్రం దాకాకూడా వెళ్ళక్కర్లేదు అన్నారట.

అప్పటికి- సభ్యులు హాయిగా ఊపిరి పీల్చుకున్నారుట.

కాళిదాసుని తలుచుకున్నప్పుడల్లా నాకు ఈ కథ జ్ఞాపకం వస్తుంది.

—పీయార్

చీకు చింతతో చిన్నపుచ్చుకుంది అతడి మనసు.

అప్పటికే క్రిష్ణమూర్తిగారు వచ్చిన అతిథుల్ని పడి పడి నవ్విస్తున్నారు. ఛలోక్తుల మీదఛలోక్తులు విసురుతూ వసపిట్టలా వాగేస్తూ.

"మొన్నీ మధ్య మేము ఇండియా వెళ్ళామని మీకు తెలుసుగా.... ఆ టూరులో ఓ పెద్ద చిత్రం జరిగిందండీ ...యింటి పన్నులు సరిగ్గా వుండటం లేదని మా బావ మరిది గోల పెడ్తేను తప్పనిసరై మునిసిపల్ ఆఫీసుకి వెళ్ళాను.... తమాషా ఏమిటంటే గుమస్తాగారి ఫైళ్ళలో అసలు మా యింటి ఆచూకీయే లేదు. ఆ నెంబరులో ఓ అద్దాల మేడ వుందని యింత వరకూ తెలియదు సార్ అన్నాడు. ఆ యల్. డి. సి. పళ్ళు యికిలిస్తూ.... ఆఫీసంతా గాలించయినా సరే




మీ యింటి కాగితాలు బయటకు తీస్తాను సార్. మీరేమీ వర్రీ అవకండి.... అన్ని వేలమైళ్ళ దూరం నుంచి మీరు ఎగిరొస్తే యిలా యిబ్బంది కలిగించటం భావ్యంకాదని నాకు తెలుసు సార్.... కాని ఏం చెయ్యమంటారు చెప్పండి.... నా ముందు ఈ సీట్లో ముత్యాలయ్యని ఓ ముసలి గుమాస్తా వుంటుండేవాడు. రిటైరు అవుతూ పరధ్యానంలో యింటి ఫైళ్ళు కొన్ని యింటికి పట్టుకపోయి తగలెట్టేశాడట.... మీకు తెలియందేముంది శాస్త్రుగారూ. ఒకోసారి మెంటల్ జబ్బులు అలాంటి వెర్రి పనులే చేయిస్తుంటాయటగా మనుషుల చేత. మీరేమీ వర్రీ అవకండి. ఎక్కడున్నా సరే మీ యింటి ఫైలు పెలికపట్టి బయటకులాగే పూచీ నాది. సరేనా అంటూ పెద్ద దండకం పఠించి ఆఖరికి మొన్నాడు వచ్చి కనిపించమన్నాడు. ఏదో పాపం అవస్థపడుతున్నాడు కదా అని సరే అన్నాను. రేపు రేపు అంటూ వరసగా మూడు రోజులు ఆ సొల్లు కబుర్లే అప్పజెప్తూ తన చుట్టూ మూడు ప్రదక్షిణాలు చేయించుకున్నాడు. ఆ పిట్టబుర్ర గుమస్తా విసుగెత్తి ప్యాంకి ఓ పదిరూపాయల కాగితం చూపించి ఏమిబోయ్ మీ గుమాస్తా కొడుకుకథ అని అడిగాను వుండబట్టలేక. ఏముంది సార్ ఫైల్ బయటకు తీయటానికి యాభై ఈకలు పీకి గుండు గొరగటానికి మరో యాభై. అసలు మొండెం మీద తల లేకుండా చేయటానికి నూటయాభై మీకు యిలాంటివన్నీ మామూలే కద సార్. ఫారెన్‌లో వుంటున్నారు. యింగ్లీషు సినిమాల్లో చూస్తున్నాంగా అంటూ సూక్తులు వల్లించాడు ఆ ప్యూన్ మహాశయుడు. అవునండీ ఆంధ్రదేశం పరిస్థితి చాలా దారుణంగా వుంది సుమండీ. ఉన్నవాడు ఏ ముడుపైనా యివ్వగలడు. మరి లేనివాడి సంగతి ఏమిటండీ. అసలు వుద్యోగస్తులకి జీతాలు తీసేసి అబ్బాయ్ మీరుచేసే పనికి లంచం యింత అని ప్రతీ పనికి ఓ ఫిక్సెడ్ రేటు పెట్టేస్తే భేషుగ్గా వుంటుందేమో!"

క్రిష్ణమూర్తిగారు చేసిన వికటాట్టహాసానికి వంత పాడు పగలబడి నవ్వారు అతిథులందరూ యిండియా అధోగతికి యింత దూరంలోవున్న తాము చేయగలిగింది ఏమీ లేదని తేలిగ్గా తీసిపారేస్తూ!

మరో ప్రక్క యిల్లాళ్ళందరూ యింగ్లీష్ షాపుల్లోని వస్తువుల రిబేటు ధరల గురించి. చవకగా వచ్చే జపాను జార్జెట్ చీరల గురించి. ఆఖరికి భర్తలు పనిచేసే వార్డుల్లోని నంగనాచి నర్సుల గురించికూడా మూకుమ్మడిగా ముచ్చటించుకుంటున్నారు.

సమయం సందర్భం చూసుకుని భార్గవరావుని సమీపించారు క్రిష్ణమూర్తిగారు పిల్లిలా మెల్లగా.

"ఏమిటండి రావుగారు అలా వంటరిగా కూర్చుండిపోయారు.... రండి మా యిల్లు

## మార్క్సిజానికి కాలదోషం

పీకింగ్, డిసెంబర్ 13—కారల్ మార్క్స్ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వాలని చైనా నిర్ణయించింది. జాతిని మరింత అధునాతనం చేయాలంటే మార్క్స్ సిద్ధాంతాలకు కట్టుబడివుండడం సాధ్యంకాదని చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "పీపుల్స్ డెయిలీ" ఇటీవల మొదటి పేజీలో ప్రచురించిన అసాధారణమైన సంపాదకీయంలో పేర్కొన్నది.

1818-1883 మధ్య కాలంలో జీవించిన మార్క్సిస్ట్ తత్వవేత్త కారల్ మార్క్స్ సిద్ధాంతాలు ప్రస్తుత కాలంలో ఆచరణ యోగ్యం కావని వాటికి కాల దోషం పట్టిందని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

మార్క్స్ నూటొక్క సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆయన సిద్ధాంతాలు కూడా నూరు సంవత్సరాల క్రితం నాటివి. ఆయన తన సిద్ధాంతాలను దాటి చెప్పిన తర్వాత ఎన్నో మార్పులు వచ్చాయని సంతకం లేని ఆ సంపాదకీయం పేర్కొన్నది.

మార్క్స్‌కు ప్రస్తుత కాలం గురించి తెలియనందున ఆయన సిద్ధాంతాలలో కొన్ని ప్రస్తుత కాలానికి తగినట్టివిగా లేవు. ఎంగిల్స్, లెనిన్ పరిస్థితికూడా అంతేనని "పీపుల్స్ డెయిలీ" వ్యాఖ్యానించింది.

నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి తెలియదు. అందువల్ల ప్రస్తుత సమస్యలను పరిష్కరించుకోవడానికి మార్క్స్, లేదా లెనిన్ సిద్ధాంతాలను పాటించలేమని ఆ పత్రిక పేర్కొన్నది.

## మార్క్సిజానికి కాలదోషమా?

ఈ వివాదంపై ఆంధ్ర దేశంలోని మేధావులు, రాజకీయవాదుల నుంచి అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాము. ఆసక్తికరమైన ఈ చర్చా వేదికలో పాఠక లోకం పాల్గొని మారుతున్న ప్రపంచంలో మారని విలువలకు మారని మనుష్యులకు సరయిన మార్గాన్ని సూచించగలరని ఆశిస్తాము! మీ అభిప్రాయాలు వీలయినంత క్లుప్తంగా, సూటిగావుండాలి. మీ అభిప్రాయ రచనలను "మార్క్సిజానికి కాలదోషమా ?" ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, పోస్ట్‌బాక్స్ నెం. 712, విజయవాడ-520 010కు వెంటనే పంపండి.

—ఎడిటర్

చూద్దురుగాని" అంటూ మేడమీది పడక గదిలోకి తీసుకువెళ్ళి గీతోపదేశం చేశారు క్రిష్ణమూర్తిగారు కమ్మగా.

"నాకు భారతిఅంతా చెప్పిందిలేండి.... అహ ఆ పిల్ల ఏదో అనుమానపడిందని మిమ్మల్ని నిలదీసి అడగటానికి కాదు ఈ ఆర్భాటమంతా. ఏదో కేవలం మీ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుందామనే నా తపనంతా. చూడండి రావుగారు! మనమంతా దేశంకాని దేశం వచ్చి అయిన వాళ్ళందరికీ దూరంగా బ్రతుకుతున్నాం. అవునా... అటువంటప్పుడు మనందరం అన్నదమ్ముల్లా మసులుకోకపోతే ఎలా చెప్పండి. ఎవరికి వారే యమునాతీరే అన్నామనుకోండి ఈ తెల్లవెధవలు మనల్ని కుమ్మరిపురుగుల్లా దొలిచేస్తారండీ...."

పూనకం పట్టిన బుద్ధ భక్తుడిలా బుద్ధిగా వింటున్నాడు భార్గవరావు. క్రిష్ణమూర్తిగారు తేటతెల్లం చేస్తున్న కలికాల ధర్మాన్ని.

"మనలో మనమాట....మందు పుచ్చుకోవటం తప్పుననుకాని ముద్దుగా. ముచ్చటగా ఓ చుక్క పుచ్చుకుంటే అదో అందం. పీపాలమీద పీపాలు ఖాళీచేస్తూ యింటి ఇల్లాలి కంటపడితే అదో పెద్ద రాద్ధాంతం. ఇల్లాలి వుసురుపోసుకుని మనం ఏం సుఖంగా వుండగలం చెప్పండి. అంతే నంబరా. అలా అని నేను త్రాగినవాడిని ఎప్పుడూ తప్పుపట్టనండోయ్. అందులో వున్న ఆనందం చెప్తే అర్థంకాదు సార్. అన్నట్లు మీరు వోడ్కా పుచ్చుకుంటారుగా లెమనేడు వోడ్కా కలిపి పుచ్చుకుంటే అబ్బ అమృతం సేవించినట్లు వుంటుందనుకోండి...." అంటూ అతడి సమాధానం కోసం ఎదురుచూడకుండా ఓ రెండుగ్లాసుల్లో అమృతోత్పాదన చేసి చూపించారు క్రిష్ణమూర్తిగారు.

బొమ్మలా నిలబడిపోయి అసంకల్పితంగా గ్లాసు అందుకున్నాడు భార్గవ.

"పుచ్చుకోండి.... పుచ్చుకోండి మనం యిలా సర్దాకి ఓ పెగ్గు వేసుకుంటే ఏమీ ఫర్వాలేదు.... కాని తప్పతాగి తూలితే యింట్లో వాళ్ళు నెత్తీనోరూ బాదుకుంటారు. మన నెత్తినున్న ఈకలు కాస్తా పీకేస్తారు. మన ఆడవాళ్ళకి ఈ పడమటి దేశాల్లో కావలసిందల్లా ఒక్కటే....ఎక్కడ సెలవు తుందో తరుముకోవటం పనికిమాలిన వస్తువులన్నీ కొని తెచ్చి యింటి నిండా పోగులు పెట్టడం. యిదండీ వాళ్ళవరస.... మీరు ఎలాగూ బంతిపూలు. చామంతిపూలు తెచ్చి పెట్టలేరు. ఈ ఇంగ్లండులో కనీసం యాభై షిఫానో జార్జెట్ చీరలు. రాయిపెట్టి రాసినా అరగని నాన్‌సిక్ గిన్నెలు కొని పెట్టారనుకోండి పండుగ చేసి మిమ్మల్ని తారావధానికే తైస్తారు. లేదంటే మామూలే. యునో నాట్ అయ్‌మిన్...."

వెటకారంగా నవ్వారు క్రిష్ణమూర్తిగారు.

ఆసక్తిగా చూశాడు భార్గవ యింకా ఏం సెలవిస్తారో అని.

"అంచేత నా సలహా ఏమిటంటే.... మీరు ఏం చేసినా గుట్టు చప్పుడు కాకుండా కానిచ్చేయండి .... అసలు మనం తెల్లాడి దగ్గర నేర్చుకోవలసింది అదే కదండీ.... మగాడికి తెగింపు కావాలి. కావలసింది తెలివిగా దక్కించుకోవాలి. అసలు మీరు పరీక్ష ఎందుకు పాస్ అవ్వలేకపోతున్నారో తెలుసా. మీకు మెడిసిన్ తెలీకా కాదు.

## నాటకరంగం

# శ్రీ కొప్పర్తి అమరలింగేశ్వరరావు

మిత్రులు "అమర్ ప్రసాద్" అని ప్రేమగా, ఆప్యాయంగా పిల్చుకునే శ్రీ అమరలింగేశ్వరరావు, పలనాటిసీమ రాజధాని అయిన మాచర్లలో జన్మించారు. చదువు సంధ్య మాచర్లలో, ఆ తర్వాత గుంటూరులోనూ కొనసాగించారు. చిరుత ప్రాయంలో చిన్నికృష్ణుడిగా "శ్రీకృష్ణ లీలలు"లో మురిపించారు. కాలేజీలో గుంటూరు హిందూకాలేజి. ఏ.సి. కాలేజీల్లో నాటకాలు ప్రదర్శించారు. 1948లో "పాండవోద్యోగ విజయాల్లో" అర్జునుడిగా నటించి ప్రేక్షకులచేత సెహబాష్ అనిపించుకున్నారు.

గుంటూరులో సంస్కృతాంధ్ర పండితులు, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, శ్రీ వావిలాల సోమయాజులు, ఆధునిక ఆంగ్ల నాటక సాహిత్య ద్రష్టలు శ్రీ టి.వి.జి.కె. శ్రీ అమరేంద్రల సాంగత్యం, శిష్యరికం, శ్రీ అమర్ ప్రసాద్‌కు స్ఫూర్తినీ శక్తినీ కలుగజేశాయి.

ఆధునిక తెలుగునాటకం స్వంత ప్రతిపత్తిని సంతరించుకుంటున్న రోజులు. అప్పుడు శ్రీ అమర్ ప్రసాద్ బాల్యమిత్రులు శ్రీ వెనిగళ్ళ మాధవరావు, శ్రీ బలభద్ర



పాత్రుని కాశీ విశ్వేశ్వరరావులతో కలిసి 1950లో "సాహితీ ఆర్ట్ థియేటర్స్" స్థాపించి సాంఘిక నాటక ప్రదర్శనలకు పూనుకున్నారు. ఎదురీత, ఎన్. జి. వో. నాటకం, విశ్వశాంతి, పరకీయ, మాబాబు, పునర్జన్మ, ప్రగతిలాంటి నాటికలు, నాటకాలు విరివిగా ప్రదర్శించి, ప్రేక్షకుల దృక్పథంలో, నాటక ప్రయోగ పద్ధతుల్లో గణనీయమైన మార్పుకు శ్రీ అమర్ ప్రసాద్ అంకురార్పణ చేశారు. ఎందరో నటులకు తర్ఫీదు యిచ్చి తయారుచేసి తెలుగు నాటక రంగానికి అందించారు.

రాయలసీమలో తెలుగు నాటకబావుటాను ఎగురవేశారు శ్రీ అమర లింగేశ్వరరావు. కోయిలకుంట్ల, గిద్దలూరు, ఆళ్ళగడ్డ ప్రాంతాల్లో ఒక దశాబ్దంపాటు విస్తారంగా నాటక ప్రదర్శనలిచ్చారు.

సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారిగా శ్రీ అమర్ ప్రసాద్ వెళ్ళినచోటల్లా తెలుగు నాటకం ప్రదర్శింపబడేలా చూశారు. తన చుట్టూ వున్న మిత్రులను ఉత్సాహపరచి నాటక ప్రదర్శనలను పురికొల్పటం, అండగా నిలబడటం శ్రీ ప్రసాద్ నిత్యకృత్యమైంది. డాక్టర్ గరికపాటి రాజారావు ఆఖరి గడియల్లో ఆయనకు చేదోడుగా వుండి, ఆయన దగ్గర నాటక విజ్ఞానం పొందగలిగారు.

నిర్భయంగా, నాటక ప్రదర్శనపై అభిప్రాయం చెప్పగల శ్రీ అమర్ ప్రసాద్ సౌమ్యులు. స్నేహానికి ప్రాణమిచ్చే ఆప్తులు. యాభై ఏళ్ళు వచ్చినా, బాధ్యతలు పెరిగినా, నాటకం అంటే ముందుండే శ్రీ కొప్పర్తి అమర లింగేశ్వరరావు ప్రస్తుతం రాజమండ్రి వాస్తవ్యులు. అక్కడి శ్రీ వెంకటేశ్వర కళాకేంద్రం నిర్వహణాధికారి.

—తారక రామారావు

చదవటం చేతకాకా కాదు .... పిరికితనం. అవును సార్.. ఆ తెల్ల వెధవ ముందు నిలబడితే. ఏమడుగుతాడో అని వణుకు. దడ.. అడగటానికేముంది ఏ చవట వెధవైనా వేయగలడు నూటొక్క ప్రశ్నలు. చెప్పేటప్పటికి దిగుతుంది తల ప్రాణం తోకకి. మీకూ నాకేకాదు ఆ అడిగే వెధవకి కూడా పుడ్తుంది గుండెల్లో గుబులు. పోతే తెల్లవాడికి తెగింపు వుంది కాబట్టి ఎక్కడికి వెళ్ళినా మునగకుండా తేలుతున్నాడు. మనం మాత్రం పిరికితనంతో యిలా అడుసులో దున్నల్లా యిరుక్కుపోతున్నాం.. అదేనండి తేడా ఎక్కడికి వెళ్ళినా ఏలినాటి శని వెంటపడి తరిమింపని మనదేశంలో వున్నప్పుడు వెనకపడ్డవాళ్ళ మధ్యన నలిగిపోతూ బ్రతికాం-ఇక్కడికి వచ్చి ఈ తెల్లవెధవల మధ్యన పడి చితికిపోతూ వెనకబడిపోతున్నాం. ఇంతకీ నేను చెప్పవచ్చేది ఏమిటంటే గతాన్ని గతంచేసి చదివింది చాలని మీరు పరీక్షల రంగంలోకి దూకండి. మీరు పాసు కాకపోతే నా పేరు క్రిష్ణమూర్తి కాదు ... ఓ.కె సార్...."

క్రిష్ణమూర్తిగారి వుపన్యాసం భార్గవరావుకి కొండంత హుషారు పుట్టించకపోయినా కాస్తంత వూరట మాత్రం కలిగించింది.



ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ యిటీవల నిర్వహించిన నాటక రచన పోటీలో ప్రధమ బహుమతి పొందిన "భారతవాసి జాగ్రత్త" రచయిత శ్రీ కె వీరరాజు (మధురశ్రీ)

"విల్లు ఎక్కుపెట్టి మీ విలువిద్యా ప్రావీణ్యత ప్రదర్శించక్కర్లేదు సార్! చిన్న పిట్టని కొట్టడానికి. గురిచూసి చిన్న రాయి విసిరితేచాలు" అన్న క్రిష్ణమూర్తిగారి ఆఖరి మాటలు వోడ్కాలో లెమనేడ్‌లా. విస్కీలో సోడాలా మత్తుగా మెత్తగా యిమిడిపోయాయి బెంగపడ్డ భార్గవరావు గుండెల్లో.

ఫలితంగా అతగాడిలో నవ చైతన్యం అవతరించింది. రథసారథి క్రిష్ణమూర్తిగారి శపథం ఫలించింది.

మరో ఆరునెలలు తిరగకుండానే ప్లాబ్ పరీక్ష పాస్ అయ్యాడు. అంతకంటే అతి కష్టమైన 'ఓ రెండు ఎమ్. డి. పరీక్షల్లాంటి మెంబర్‌షిప్ పరీక్షలుకూడా సునాయాసంగా లాగించేశాడు భార్గవరావు!

కాని ఆ తరువాత పది పన్నెండు మాసాల్లో ఆ యింట్లో ఎంతో మార్పు వచ్చింది.

బలానికి మందులా రోజూ రాత్రి భార్గవ బ్రాందీ పుచ్చుకుంటున్నా ఇంటిలో లాండ్ యూనిట్ నిండా రకరకాల మత్తుపానీయాలు రంగురంగు సీసాల్లో మూలుగుతున్నా. భర్త పదే పదే స్నేహితుల్ని సకుటుంబ సమేతంగా ఇంటికి ఆహ్వానించి మందు పార్టీలు యిస్తున్నా భర్తని జాడించి ఆరేయలేదు సరికదా కనీసం మాటవరసకైనా ఏమిటీవరస అని అడగలేదు భారతలక్ష్మి.

సంస్కారరీత్యా మత్తుపానీయాలు పెద్ద ఎత్తున ముట్టకపోయినా సొసైటీ కోసం తన కట్టుబాట్లు కాస్త సడలించుకుందో లేక గడించేవాడు గుడించేవాడు కట్టుకున్నవాడే అయితే తప్పు పట్టాల్సిన పనేముంది అనుకుందో ఆ మహాసాధ్వి ఆ క్రిష్ణపరమాత్మకే తెలియాలి మరి!!!

